## క్లుప్తంగా

### కవిటి డీటీగా ఈశ్వరరావు



కవిటి: మండల రీసర్వే ప్రాజెక్ట్ డిప్యూటీ తహసీల్దార్‌గా బలివాడ ఈశ్వరరావు పదోన్నతిపై నియమితులయ్యారని తహసీల్దార్ రాచర్ల అప్పలరాజు మంగళవారం తెలిపారు. ఈయన పాందూరు డీటీగా పని చేస్తూ ఇక్కడకు వచ్చారన్నారు. మండలంలో సమగ్ర భూసర్వే కార్యక్రమం నిరంతర పర్యవేక్షణకు ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో డీటీ నియామకంతో మరింత పారదర్శకంగా, వేగవంతంగా ఈ ప్రక్రియ చేపట్టేందుకు అవకాశం ఉందని తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ పడాల రామచంద్రరావు అన్నారు.

### 10న మండల సర్వసభ్య సమావేశం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల పదో తేదీ ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి 38 మంది సర్పంచ్‌లు, 21 మంది ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

### నత్తనడకన పైప్‌లైన్ పనులు



రోడ్డును తవ్వేసి వదిలేసిన దృశ్యం

టెక్కలి: ప్రభుత్వం ఎంతోమంచి ఉద్దేశంతో ఇంటింటికీ మంచినీటి కుళాయిలు వేస్తున్నారని.. అయితే కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయని కె.కొత్తూరు పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా సుమారు 28 లక్షల రూపాయలతో ఇంటింటికీ మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యం వలన ఎక్కడికక్కడే రోడ్లు తవ్వేసి అధ్వానంగా వదిలేశారని గ్రామస్తులు చెబుతున్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వజ్రపుకొత్తూరు రూరల్: ఒంకులూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ లింగాల సంధ్యారాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు జోగి అప్పారావు పనులను పర్యవేక్షించారు.

### తక్షణ సాయం అందజేత

కంచిలి: బొగాబెణి పంచాయతీ పరిధి జెన్నాఘాయి, బాసుబంజిరి గ్రామాలకు చెందిన బుడ్డెపు చంద్రశేఖరం, గూడ నిమ్మలు ఇటీవల మృతి చెందారు. దీంతో నామినిగా ఉన్న కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా 10 వేల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని సర్పంచ్ గణప సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు మంగళవారం అందజేశారు.

### ఘనంగా పాఠశాల వ్యవస్థాపక దినోత్సవం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: పట్టణంలోని జ్ఞానభారతి సీబీఎస్‌ఈ పాఠశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఈవో జోహార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఏపీ బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, వి.ఆర్.మూర్తి, ప్రేమ్, రషీదా సుల్తానా, ఐబీ పండా పాల్గొన్నారు.

### నాడు-నేడు పనుల పరిశీలన

సంతబొమ్మాళి: సవరపేట, ఆరికవలస కేజీబీవీల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను వరల్డ్ బ్యాంక్ కమిటీ సభ్యులు ప్రవీణ్, విజయకుమార్ మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతి, మరుగుదొడ్లు, తరగతిగదుల నిర్మాణాలపై ఆరాతీశారు. నిధుల ఖర్చుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

### ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైల జవహర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల వయసు, ఎనిమిదో తరగతి చదివిన వారు అర్హులన్నారు. ఈ నెల ఏడో తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 63010 46329 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

### అందరికీ స్వచ్ఛమైన నీరు

మందస:జలజీవన్ మిషన్ ప్రాజెక్టు ద్వారా అందరికీ మంచినీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అధికారులు,ప్రజాప్రతినిధులు అన్నారు. కొంకడాపుట్టి, కుంటికోట, బసవసాయి, హంసరాళి, నారాయణపురం గ్రామాల్లో మంగళవారం జలజీవన్ మిషన్‌పై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వివిధ పంచాయతీల సర్పంచ్‌లు మజ్జి కుమార్‌చంద్ర, దుంపల వైకుంఠరావు, సవర విజయలక్ష్మి, బురద జగదీష్, బత్తిని తేజేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గొరకల పార్వతి, సవర హరినారాయణ, జలజీవన్‌మిషన్ టీం లీడర్ ఐ.నిరంజన్ పాల్గొన్నారు.

# పింఛన్లతో ఆర్థిక భరోసా



వజ్రపుకొత్తూరు రూరల్: చినవంకలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



పలాస: పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు



టెక్కలి: బొప్పాయిపురం గ్రామ సచివాలయం వద్ద కొత్త పింఛన్లు అందజేస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: నూతన పింఛన్ అందజేస్తున్న సాయిరాజు

- పింఛన్ పెంపు వారోత్సవాల్లో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: సూర్యోదయానికి ముందే ఇంటికి వచ్చి చిరునవ్వుతో వలంటీర్లు పింఛన్ రూపంలో అందించే 2,750 రూపాయలు లబ్ధిదారుల్లో ఆర్థిక భరోసా నింపుతోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు. నూతన పింఛన్ల పెంపు వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్త ఏడాది తొలి రోజునే అవ్వా, తాతలు, ఒంటరి మహిళలు, వితంతువులు, కళాకారులు, నేతన్నలు, మత్స్యకారులులకు పింఛన్ల మొత్తాన్ని పెంచుతూ అందజేశారన్నారు. లక్షలాది మంది జీవన ప్రమాణాలు పెంపుదలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుడు చనిపోతే తప్పా కొత్త పింఛన్ అందించే సాహసం చేయలేకపోయేవారన్నారు. జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే పింఛన్లు మంజూరయ్యేవని ఆరోపించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలన్నదే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని సాయిరాజ్ అన్నారు. మండలంలో ఒక్క పింఛన్ కూడా తొలగించలేదన్నారు. అలాగే అదనంగా 278 మందికి నూతన సంవత్సరం కానుకగా పెంచిన డబ్బులతో పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తుగడలు వేసినా రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని.. మళ్లీ జగనే సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీడీఓ కె.రామారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ నల్ల సుగుణ, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పార్టీ నాయకులు దుక్క లోకేశ్వరరావు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**లబ్ధిదారుల ఆనందం**

టెక్కలి: ఒక వైపు పెరిగిన పింఛన్, మరో వైపు కొత్త పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు టెక్కలి మండలం బొప్పాయిపురం పంచాయతీ పరిధిలో నిర్వహించిన పింఛన్ వారోత్సవాల్లో భాగంగా పెంచిన పింఛన్‌తో పాటు, కొత్త పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

**సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం**

వజ్రపుకొత్తూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని పలువురు సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మోట్టూరు, చినవంక, గడూరు, అక్కుపల్లి, బైపల్లి తదితర గ్రామాల్లో పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేరువ చేస్తోందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2,500 నుంచి 2,750 రూపాయలకు పింఛన్ పెంచడంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. చినవంకలో ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. సర్పంచ్‌లు లండ లోలాక్షి, డొంక ఉష, ఎల్.సంధ్యారాణి, ఎంపీటీసీ సభ్యులు మద్దు పరమేశ్వరి, తిర్రి గుణ, వడ్డి భాగ్యలక్ష్మి, కన్వీనర్ ఉన్నారు.

**బ్రాహ్మణతర్లా గ్రామంలో..**

పలాస: బ్రాహ్మణతర్లా గ్రామంలో కొత్త పింఛన్లను పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, సర్పంచ్ బాడాన పుష్ప పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తుంగాన రమణమ్మ, ఉపసర్పంచ్ పొందర ఈశ్వరరావు పాల్గొన్నారు.

**'అర్హులందరికీ సంక్షేమం'**

సోంపేట: అర్హులందరికీ సంక్షమాన్ని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను రూ.2,750కు పెంచి లబ్ధిదారులపై ఉన్న అభిమానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చాటుకున్నారన్నారు. ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రొుతు విశ్వనాథం, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తడక జోగారావు, ఎస్.భాస్కరరావు, హరీష్, ఎంపీటీసీ సభ్యుడు పి.కామేష్, పార్టీ నాయకులు ఉగ్రపల్లి తిరుపతిరావు, బైపల్లి రామారావు పాల్గొన్నారు.

**ఆరో వార్డులో..**

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి ఆరోవార్డు పెసరపాడులో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు రోణంకి వెంకటరమణ కొత్తగా మంజూరైన తొమ్మిదిమందికి పింఛన్ల డబ్బులను అందజేశారు. చినబడం సచివాలయం పరిధిలో 300 మందికి పెంచిన పింఛన్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ కార్యదర్శి ఢిల్లీశ్వరరావు, వలంటీర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

**పలు గ్రామాల్లో..**

వజ్రపుకొత్తూరు: పెద్దమురహరిపురం, రెయ్యిపాడు, బెండి, కొండవూరు, మహదేవిపురం తదితర గ్రామాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లతో పాటు పాత పింఛన్‌దారులకు డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పంపిన లేఖను లబ్ధిదారులకు చదివి వినిపించారు. పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర, వైస్ ఎంపీపీ తమ్మినేని శ్రావణి, పార్టీ మండల ప్రధాన కారదర్శి తమ్మినేని శాంతారావు, సచివాలయ కన్వీనర్లు గొరకల విశ్వనాథం, గొరకల వెంకటరత్నం, మద్దిల హరినారాయణ, సర్పంచ్ బత్సల ధర్మారావు పాల్గొన్నారు.

**వడ్డివాడలో..**

సంతబొమ్మాళి: వడ్డీవాడ సచివాలయం పరిధిలో పింఛన్ల పంపిణీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక సర్పంచ్ కె.ఇందిర, ఎంపీటీసీ సభ్యురాలు కె.సుకన్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, ప్రసాద్ పాల్గొన్నారు.



సోంపేట: పింఛన్లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కాశీబుగ్గ: పింఛన్లను అందజేస్తున్న శ్రీనివాసరావు



వజ్రపుకొత్తూరు: పీఎంపురంలో కొత్త పింఛన్లను అందజేస్తున్న సచివాలయ కన్వీనర్లు



సంతబొమ్మాళి: సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



సోంపేట: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



ఇచ్ఛాపురం రూరల్: ట్యాబ్‌లతో విద్యార్థులు, నాయకులు



వజ్రపుకొత్తూరు: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

సోంపేట: సోంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, ఉప సర్పంచ్ మల్లా వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు ఎ.రాజ్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల చెంతకే డిజిటల్ విద్యను తీసుకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఈదుపురం పంచాయతీ సర్పంచ్ నర్తు వరప్రసాద్ అన్నారు. ఈదుపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదాశివుని రాధాకృష్ణన్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నర్తు ప్రేమ్‌కుమార్, రామచంద్ర బెహరా, ఇన్ ఫిష్‌లాండ్ చైర్మన్ రామచంద్ర బెహరా, తిప్పన దాలయ్యరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: కొండవూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ ప్రక్రియ జరిగింది. సర్పంచ్ కొల్లి భాస్కరరావు, వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం కన్వీనర్ కొల్లి రమేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇప్పిలి అప్పన్న, వాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మంత్రి పరామర్శ



గంగమ్మ చిత్ర పటం వద్ద మౌనం పాటిస్తున్న మంత్రి అప్పలరాజు

పలాస: బొడ్డపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొడ్డు సుధాకర్ తల్లి గంగమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో సుధాకర్ కుటుంబ సభ్యులను మంత్రి సీదిరి అప్పలరాజు మంగళవారం పరామర్శించి సంతాపం తెలియజేశారు. గంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీసీ సభ్యుడు మద్దిలి పాపారావు ఉన్నారు.

### వృద్ధుడికి ఆర్థిక సాయం

టెక్కలి రూరల్: రావివలస పంచాయతీ పరిధి చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన వృద్ధుడు యలమంచి దండాసి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న టెక్కలికి చెందిన హ్యూమనిటీ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పది వేల రూపాయల ఆర్థికసాయాన్ని దండాసికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎస్.సింహాచలం, జె.కృష్ణారావు, ఉపాధ్యాయురాలు వాణి, ఇప్పిలి హరికృష్ణ పాల్గొన్నారు.

## 'గడప గడపకు' ఫిర్యాదులు పరిష్కరించండి



నాయకులు, అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశించారు. నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల అధికారులు, పార్టీ నాయకులతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై పలాసలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నూతనంగా గుర్తించిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల వర్తింపు, హౌసింగ్ స్కీం, పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా చూడాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు మధుసూదన్, పాపారావు, ఎంపీడీవోలు రమేష్‌నాయుడు, ఈశ్వరమ్మ, నాయకులు పానిల శ్రీనివాసరావు, పైల వెంకటరావు, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పుక్కళ్ల గురయ్యానాయడు, సూర్యారావు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్

సోంపేట: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ ప్రభుత్వం నడుస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్ అన్నారు. అన్నివర్గాల సంక్షేమమే తన అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. సిరిమామిడి సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం 'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని వివరించడంతోపాటు మూడున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమం అందజేయడమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శాడి శ్యాంప్రసాద్ రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మాన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు పి.సరోజని, పార్టీ నాయకులు బి.కామేశ్వరరావు బి.ఢిల్లీరావు, బి.పాపారావు, పి.సూర్యనారాయణ, ఉగ్రేసేన్, రెయ్యి పాపారావు, కూర్మారావు, పాల్గొన్నారు.

### కళింగ వనసమారాధనకు ఆహ్వానం

వజ్రపుకొత్తూరు: కళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఎనిమిదో తేదీన చినబడంలో నిర్వహించే నియోజకవర్గస్థాయి వనసమారాధనకు నాయకులు ఆహ్వానాలను అందజేస్తున్నారు. సంఘ నాయకులు దువ్వాడ హేమబాబు చౌదరి, దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ డి.జీవితేశ్వరరావులు బెండి, మహదేవిపురం, బట్టుపాడు, పూండిగల్లో గ్రామాల్లోని ప్రజలకు మంగళవారం పర్యటించి ఆహ్వాన పత్రికలు అందించారు.

# సావిత్రిబాయిపూలేకు ఘన నివాళి



కవిటి: ఎమ్మార్సీలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



టెక్కలి: సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచర్లను సన్మానిస్తున్న సిబ్బంది



పలాస: బ్రాహ్మణతర్లా జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: ముచ్చింద్ర పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



కంచిలి: మండల విద్యావనరుల కేంద్రం వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఈవో శివరాంప్రసాద్ తదితరులు



మందస: అంబుగాంలో టీచర్లను సత్కరిస్తూ..



వజ్రపుకొత్తూరు రూరల్: ఎంఆర్‌సీలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తూ..



నందిగాం: పెద్దతామారాపల్లిలో టీచర్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు



సోంపేట: ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న జైభీమ్ సేన ప్రతినిధులు

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలితరం మహిళా ఉపాధ్యాయినిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. పూలేను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో టీచర్లను దుశ్శాలువలతో సత్కరించి గౌరవించారు.



కాశీబుగ్గ:పలాస ఉదయపురం పాఠశాలలో టీచర్లను సత్కరిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: రామకృష్ణాపురంలో ఉపాధ్యాయిని సంతోషిని పండాను సన్మానిస్తున్న దృశ్యం

# ఆక్రమణలు లేకుండా చూడాలి

- సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి
- టెక్కలి జిల్లా ఆస్పత్రి పరిశీలన



ఆస్పత్రి ఆవరణలో ఆక్రమణల గురించి తెలుసుకుంటున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

టెక్కలి: ఆస్పత్రి పరిసరాల్లో ఎటువంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వెనుక భాగంలో పలు నిర్మాణాలపై సిబ్బంది, ఐపీఎంబీసీ, వంశధార అధికారులతో మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో ఆక్రమణలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.సూర్యారావు, ఆర్ఎంవో శ్రీరాములు, వంశధార ఈఈ శ్రీకాంత్, ఇన్‌చార్జి తహసీల్దారు కిశోర్ ఉన్నారు.

**ఇసుక పక్కదారిపై ఆరా**

తిర్లంగి గ్రామ సచివాలయం పరిధిలో లబ్ధిదారుల కోసం ప్రభుత్వం అందజేసిన ఇసుక పక్కదారి పట్టినట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆరా తీశారు. తిర్లంగి గ్రామంలో లబ్ధిదారులతో మాట్లాడారు. ఇసుక పక్కదారి పట్టిన వైనంపై సంబంధిత ఇంజినీరింగ్ సహాయకుడిని ప్రశ్నించగా అతను మౌనం వహించడంతో వివరాలు సేకరించి వెనుదిరిగారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై చిరంజీవి

కంచిలి: క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.చిరంజీవి అన్నారు. బూరగాం గ్రామంలో యువభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో బడియా గాంధీ నేతృత్వంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం ఎస్సై ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, బెట్టింగ్‌లు వంటివి చేపట్టరాదన్నారు. కార్యక్రమంలో స్థానిక నేత అప్పారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.